


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

20 జనవరి 2026 పేజీలు : 08 మంగళవారం


## ప్రైవేట్ ట్రావెల్స్ దోపిడీ

- కొరవడిన అధికారుల తనిఖీ
- ప్రైవేటు బస్సులపై.. ప్రభుత్వం కఠిన చర్యలు ఎప్పుడు ?



- పండగలు వస్తే.. ప్రైవేట్ ట్రావెల్స్‌కు పండుగే పండుగ
- బెంబేలెత్తుతున్న ప్రయాణీకులు

సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో జరుపుకోవాలనే తపనతో లక్షలాది మంది హైదరాబాద్, బెంగుళూరు, తమిళనాడు నుంచి నెల్లూరు వైపు వచ్చి తిరిగి బయలుదేరుతున్న వేళ, ప్రయాణీకుల బలహీనతను ఆసరాగా చేసుకుని ప్రైవేటు ట్రావెల్స్ మాఫియా దోపిడీకి తెగబడుతోంది. బస్సులు దొరకడం లేదు.. దొరికినా ఆకాశాన్ని తాకే చార్జీలతో ప్రజలను నిలువునా దోచుకుంటున్నారు. రైళ్లలో బెర్తులు దొరకడం లేదు. ఏ ట్రైన్ కోసం ట్రై చేసినా.. రిగ్రెట్ అనే వస్తుంది. స్లీపర్, ఏసీ, థర్డ్, సెకండ్, ఫస్ట్ క్లాస్.. ఇలా అన్ని బెర్తులు నిండిపోయాయి. పోనీ బస్సులైనా ఎక్కుదామా.. అంటే ఆర్టీసీ ప్రత్యేక బస్సులు వేసినా డిమాండ్‌కు సరిపోవడం లేదు. ఈ పరిస్థితిని పూర్తిగా క్యాష్ చేసుకునేందుకు ప్రైవేట్ ట్రావెల్స్ సంస్థలు కుమ్మక్కై రేట్లను ఇష్టానుసారంగా పెంచేశాయి.

**నెల్లూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :**

సాధారణంగా హైదరాబాద్, బెంగుళూరు, తమిళ నాడు నుంచి నెల్లూరు వైపు వచ్చి తిరిగి బయలుదేరుతున్న వేళ.. నెల్లూరు వంటి రూట్లలో ఆఫర్లతో కలుపుకుని ప్రైవేటు బస్సు టికెట్ రూ.600 నుంచి రూ.1200 మధ్య ఉంటుంది. కానీ సంక్రాంతి డిమాండ్ పేరుతో ఇదే టికెట్‌ను రూ.2 వేల నుంచి రూ.3,500 వరకు వసూలు చేస్తున్నారు. కొన్ని ట్రావెల్స్ ఏజెన్సీలు డిమాండ్ ఎక్కువగా ఉన్న రూట్లలో నాలుగు రెట్లు ధర పెంచాయి. ఆన్‌లైన్ టికెట్ జారీ చేసే రెడ్‌బస్, అభిబస్ వంటి వెబ్‌సైట్స్‌లోనూ స్పష్టంగా పెంచిన రేట్లు దర్శనమిస్తున్నాయి. ఆన్‌లైన్ బుకింగ్ యాప్స్‌లో సీట్లు లేవని చూపించి, అదే బస్సుల్లో ఏజెంట్ల ద్వారా ఆఫ్‌లైన్‌లో అధిక ధరలకు అమ్ముతున్నారు. పలు ప్రైవేట్ బస్టాండ్ల వద్ద ట్రావెల్స్ ఏజెంట్లు 'ఇది లాస్ట్ సీట్.. డిమాండ్ చాలా ఎక్కువగా ఉంది. కాసేపాగితే అదీ పోతుంది' అంటూ ప్రయాణికులను భయపెట్టి డబుల్, ట్రిపుల్ ధరలకు టికెట్లు అంటగడుతున్నారు.

గ్రామాలకు వెళ్లి తల్లిదండ్రులతో సంక్రాంతి పండుగ జరుపుకొని తిరిగి వెళ్ళాలనుకొనే ఉద్యోగులు, కుటుంబాలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాయి. ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబాలపై ఈ భారం ఎక్కువగా పడుతోంది. 'టికెట్ ఖర్చే పండుగ ఖర్చుగా మారింది' అంటూ ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేటు ట్రావెల్స్ మరింతగా దోపిడీ చేస్తున్నాయి. నెల్లూరు విశాఖ పట్టణం, విజయవాడ, కాకినాడ, రాజమండ్రి, తిరుపతి, ఒంగోలు వెళ్లే బస్సులు కొరతగా మారడంతో ధరలు విచ్చలవిడిగా పెరిగాయి.

### నామమాత్రపు తనిఖీలతో ట్రావెల్స్ ఆగడాలు ఆగేనా !

రెండు రాష్ట్రాల రవాణా శాఖలు, ఆర్టీసీ అధికారులు ఈ అక్రమ ధరల పెంపుపై కఠినంగా వ్యవహరించకపోవడం వల్లే ఈ మాఫియాకు అడ్డూ అదుపు లేకుండా పోయిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పండుగ సీజన్‌లో ఫిక్స్‌డ్ రేట్లు, గరిష్ఠ చార్జీల నియంత్రణ లేకపోవడంతో

-మిగతా 2లో

## ప్రజా ఫిర్యాదుల పట్ల అలసత్వం ఉండరాదు

**ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల - ఎస్పీ పీజీఆర్ఎస్‌కు 95 ఫిర్యాదులు**

**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :**

ప్రజా ఫిర్యాదుల పట్ల అలసత్వం ఉండరాదని, ప్రజలతో జవాబుదారీగా వ్యవహరించి పిటీషన్లను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల అధికారులకు సూచించారు. అలాగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి చట్ట ప్రకారం విచారణ జరిపి న్యాయం జరిగే విధంగా పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (ఎస్పీ పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ సోమవారం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యల వినతు లను స్వీకరించి ఫిర్యాదుదారులతో ఎస్పీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో 95 ఫిర్యాదులు స్వీకరించినట్లు ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సీహెచ్ సౌజన్య, రూరల్ డిఎస్‌పి ఘట్టమనేని శ్రీనివాస రావు, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, పిసిఆర్ సీఐ భక్తవత్సవ రెడ్డి, మహిళా స్టేషన్స్ సీఐ సుబ్బారావు, కంప్లైంట్ సెల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలను తక్షణం పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా**



02 పేజీలో

# అమరజీవి జాకీర్ స్మరణార్థం భారీ అన్నదానం





**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నగర రాజకీయాల్లో తనదైన ముద్ర వేసి, పేదల పాలిట ఆపద్బాంధవుడిగా పేరు తెచ్చుకున్న 42, 43 క్లస్టర్ ఇంచార్జ్ జాకీర్ అకాల మరణం తర్వాత కూడా ఆయన జ్ఞాపకాలు నగరాన్ని వీడటం లేదు. ఆయన స్మరణార్థం కుటుంబ సభ్యులు, ఆత్మీయ మిత్రులు చేపట్టిన సేవా కార్యక్రమాలు ఆయన వ్యక్తిత్వాన్ని మరో సారి చాటిచెప్పాయి. సోమవారం నెల్లూరులోని పార్టీ కార్యాలయం వద్ద జాకీర్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు..

**సేవా పథంలో ఆయన ఆశయాలు సజీవం**
**పార్టీ కార్యాలయం వద్ద జనసందోహం**
**పేదలకు అన్నప్రసాదం పంపిణీ చేసిన కుటుంబ సభ్యులు**
**జాకీర్ మరణం.. మా గుండెల్లో గాయం**
**తరలివచ్చిన టీడీపీ శ్రేణులు, అభిమానులు**

### కిటకిటలాడిన పార్టీ కార్యాలయం..

జాకీర్ మరణం వార్త విన్నప్పటి నుండి విషాదంలో ఉన్న అభిమానులు, కార్యకర్తలు ఈ అన్నదాన కార్యక్రమానికి భారీగా తరలివచ్చారు. కేవలం పార్టీ శ్రేణులే కాకుండా, ఆయన నిరంతరం సేవ చేసే 42, 43 డివిజన్ల ప్రజలు, పేదలు వేలాదిగా తరలివచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యాలయ పరిసరాలన్నీ ఆయన నామస్మరణతో మార్మోగాయి. జాకీర్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. ఆయనకు ప్రజలకు సేవ చేయడమే పరమావధి అని, ఎప్పుడూ తన వద్దకు వచ్చే పేదవాడి ఆకలి తీర్చాలని పరితపించేవారని, ఆయన భౌతికంగా మా మధ్య లేకపోయినా, ఆయన ఆశయాలను ఈ సేవా కార్యక్రమాల ద్వారా కొనసాగిస్తామని భావోద్వేగానికి లోనయ్యారు. మంత్రి నారాయణకు అత్యంత సన్నిహితుడిగా, నమ్మకస్తుడిగా పేరున్న జాకీర్ నివాళి కార్యక్రమంలో పలువురు ప్రముఖ నేతలు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. జాకీర్ లేని లోటు పూడ్చలేనిదని, మొన్నటి అంతిమ యాత్రలో మంత్రి నారాయణ పాడె మోసి ఆయ న విలువను చాటి చెప్పారు. ఈ రోజు ఇక్కడ కనిపిస్తున్న జనసందోహమే ఆయన ఎంత గొప్ప నాయకుడో చెబుతోందన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు ఆయన పేరు పెట్టాలన్న ప్రతిపాదన ఆయన సేవలకు ఇచ్చే నిజమైన గౌరవం అని కొనియాడారు. అన్నదాన కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నేతలు, టీడీపీ నగర నాయకులు, క్లస్టర్ పరిధిలోని కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాకీర్‌కి ఘనంగా నివాళులు అర్పించారు.


# పీజీఆర్ఎస్‌లో పాల్గొన్న అధికారులు



**రాపూరు, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పీజీఆరచవతీతీచస్ కార్యక్రమంలో రాపూరు మండల అధికారులు పాల్గొన్నారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో జరిగిన పీజీఆరచవతీతీచస్ పరిష్కార వేదికలో తహసీల్దారు పి లక్ష్మీ నరసింహం, ఎంపీడీవో భవాని ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తులను పరిశీలించి తమ పరిధిలో ఉన్న సమస్యలకు పరిష్కారం చూపించి ఉన్నత అధికారుల పరిష్కరించే సమస్యలపై ప్రతిపాదనలు పంపడం జరిగింది.

# ప్రైవేట్ ట్రావెల్స్ దోపిడీ..

(మొదటి పేజీ తరువాయి)



ప్రైవేటు ట్రావెల్స్ ప్రయాణికుల జేబులు ఖాళీ చేస్తున్నాయి. ప్రైవేటు ట్రావెల్స్ మాఫియా టికెట్ల భారీ పెంపుపై తక్షణమే నియంత్రణ అవసరమని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. ఏటా సంక్రాంతి వచ్చిందంటే చాలు తమ ప్రయాణాల అవసరాలను ఆసరగా చేసుకుని టికెట్ల రేట్లు పెంచుతూ తమ జేబులు ఖాళీ చేస్తున్నార. ప్రభుత్వాలు వెంటనే జోక్యం చేసుకుని, గరిష్ట టికెట్ ధరలు నిర్ణయించడం, అక్రమంగా అధిక చార్జీలు వసూలు చేస్తున్న ట్రావెల్స్‌పై దాడులు చేయడంపై దృష్టి పెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆన్‌లైన్-ఆఫ్‌లైన్ బుకింగ్ మోసాలపై చర్యలు తీసుకోవడం వంటి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

సంక్రాంతి వచ్చిందంటే ఏపీలో అన్ని ప్రాంతాలు సందడిగా మారిపోతాయి. దేశ, విదేశాల్లో స్థిరపడిన ఆంధ్రప్రదేశ్ వాసులు తమ స్వగ్రామాలకు పయనమవుతారు. కుటుంబ సభ్యులతో కలిసి సంక్రాంతి సంబరాలను జరుపుకుంటున్నారు. అందులోనూ చాలా మంది హైదరాబాద్ , బెంగుళూరు,తమిళనాడు నుంచి ఏపీలోని నెల్లూరు వివిధ ప్రాంతాలకు పయనమవుతారు. బస్సులు, కార్లు, రైళ్లు అనే తేడా లేకుండా అందుబాటులో ఉన్న ప్రతి ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకుంటారు. రద్దీ ఎక్కువగా ఉండడం వల్ల అవస్థలు కూడా పడుతుంటారు. కానీ పండుగ.. అందులోనూ పెద్ద పండుగ.. ఎలాగైనా ఇంటికి చేరాలనే తపన వారిని వెంటాడుతూ ఉంటుంది. దీంతో ఆపసోపాలు పడుతూ సంక్రాంతి సమయానికి ఇంటికి చేరిపోతుంటారు. అయితే ఇదే అదనుగా భావించి ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు రెచ్చిపోతుంటాయి. అరకొర వసతులకు కూడా అందినకాడికి దోచుకునే ప్రయత్నం చేస్తాయి. పేద, ధనిక బేధం లేకుండా.. ప్రయాణించాలంటే అడిగినంతా పెట్టి టిక్కెట్ కొనాల్సిందేనని డిసైడ్ చేసేస్తాయి. కాదు.. కూడదంటే.. ప్రయాణం మానుకోండని పరోక్షంగానే ప్రయాణికులకు హితవు పలుకుతుంటాయి. ప్రతి ఏడాది ఇదే తీరుతో దోచుకున్నోడికి దోచుకున్నంత అన్నట్లుగా ప్రైవేట్ ట్రావెల్స్ దందా సాగిపోతూ ఉంటుంది. ఇక చేసేది ఏమి లేక ఏపీకి వెళ్లే ప్రయాణికులు కూడా ఎంత ఎక్కువైనా డబ్బులు చెల్లించి టిక్కెట్ కొనేస్తుంటారు. ప్రభుత్వాలు వెంటనే జోక్యం చేసుకుని, గరిష్ట టికెట్ ధరలు నిర్ణయించడం, అక్రమంగా అధిక చార్జీలు వసూలు చేస్తున్న ట్రావెల్స్‌పై దాడులు చేయడంపై దృష్టి పెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆన్‌లైన్ - ఆఫ్‌లైన్ బుకింగ్ మోసాలపై చర్యలు తీసుకోవడం వంటి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజా సమస్యలను తక్షణం పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా**



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ హిమాన్షు శుక్లా, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్, డిఆర్డిఏ పిడి నాగరాజు కుమారి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిడి నాగశేఖర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి శ్రీధర్ రెడ్డి, ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు, పింఛన్లకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని, వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపో తున్నారో అర్జీదారులకు సవివరంగా వివరించాలన్నారు. ప్రజా సమస్య పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను బియాండ్ ఎస్‌ఎల్‌ఏ పోకుండా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమం సజావుగా సాగేందు కు అన్ని ఏర్పాట్లును జిల్లా అధికారులు చేపట్టారు. వీటిలో సహాయ కులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా, మండలస్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ, ప్రత్యేక క్యూలైన్లు తదితర ఏర్పాట్లు చేయడంతోపాటు షామియానాలు వేసి నీడను కల్పించారు. సోమవారం జరిగిన ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికలో నూతనంగా ఫిర్యాదుల స్వీకరణ త్వరితగతిన పరిష్కారానికి డివిజనుల వారీగా రెవెన్యూ క్లినిక్ ప్రత్యేక కౌంటర్లను తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసి అర్జీల సత్వర పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో విస్తృతంగా కొనసాగుతున్న డ్రోన్ నిఘా

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సూచనల మేరకు సంబంధిత డీఎస్పీ ఆధ్వర్యంలో ఆయా ఎస్ఐ/సీఐల సమక్షంలో డ్రోన్‌తో, నెల్లూరు పట్టణ, శివారు, నిర్మానుష్యమైన ప్రదేశాల్లో క్షుణ్ణంగా పరిశీలించి.. పట్టణ సమీప ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి సారించి ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసులు అడ్డుకట్ట వేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు, అదేవిధంగా సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు, ప్రత్యేకంగా టౌన్ పరిసర ప్రాంతాల్లో రాత్రి 7 గంటల నుండి 9 గంటల వరకు విస్తృతంగా డ్రోన్ నిఘా ఏర్పాటు చేశారు. జిల్లాలోని శివారు ప్రాంతాలలో నేరాలకు చెక్ పెడుతూ, జల్లెడ పడుతున్నారు. అందులో భాగంగా ఓపెన్ డ్రింకింగ్‌పై ఉక్కుపాదం మోపుతూ కేసులు నమోదు చేయడం జరిగింది. గ్యాంబ్లింగ్, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై నిర్మానుష్యమైన ప్రదేశాలలో డ్రోన్ నిఘా.. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. నేర నియంత్రణే లక్ష్యంగా క్రైమ్ ప్రోన్ ఏరియాలపై డ్రోన్ కెమెరాలతో నిరంతరం నిఘా ఉంచామన్నారు. క్రైమ్ ప్రోన్ ఏరియాలపై డ్రోన్ కెమెరాలను ఉపయోగించి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. బహిరంగంగా మద్యం సేవించడం, గంజాయి, పేకాట నిర్వహణ, ఈవ్ టీజింగ్, చైన్ స్నాచింగ్, రహదారి ప్రమాదాలు, దొంగతనాలు, రద్దీ ప్రాంతాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు, నేరాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టారు. నేరాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న నిశితమైన ప్రదేశాలను ముందుగా గుర్తించి, పాడుపడిపోయిన బంగ్లాలు, తోటలు, బహిరంగ ప్రదేశాలను, పార్కులు, నదీ తీరాలను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి, నిఘా ఏర్పాటు చేశారు. ఎవరికైనా అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే డయల్ 112 లేదా ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నంబర్ 1972కి తెలియజేయాలని పోలీసులు తెలిపారు.



# చెరువు కట్ట సంఘంకు నీటి సరఫరా చేయాలి : సీపీఎం

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణం 36వ వార్డు చెరువు సంఘంకు సుమారు మూడు నెలల నుండి నీటి సరఫరా ఆగిపోయిందని దీని వలన అక్కడ ప్రజలు సోమవారం కావలి మున్సిపల్ కమిషనర్‌కి అర్జీని ఇచ్చి వారు మాట్లాడుతూ.. మా సంఘానికి సుమారు మూడు నెలల నుండి నీటి సరఫరా ఆగిపోయిందని దీని వలన చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామనీ ఈ సంఘంలో సుమారు వంద కుటుంబాల పేదలు నివాసముంటున్నామని మేమందరం నిత్యం కూలి పనులు చేసుకుని ఏ రోజు కా రోజు పూట గడుపుకుంటున్నామని 3నెలల నుండి నీటి సరఫరా ఆగిపోవడంతో చాలా ఇబ్బందులకు గురవుతున్నామని ప్రస్తుతం మూడు నాలుగు రోజులకు ఒకసారి ట్యాంకర్ ద్వారా చాలీచాలని నీళ్ళు పోస్తున్నారని ఇది చాలా అన్యాయమని మా సంఘానికి నీటి సమస్య తీర్చేందుకు సుమారు సంవత్సరం క్రితం పైపులైను వేసి వీధి కొళాయిలు బిగించారని వేసిన తర్వాత కొన్ని రోజులు బాగానే నీళ్లు వచ్చాయని ఇప్పుడు మూడు నెలల నుండి సరఫరా ఆగిపోయిందని నిత్యం పనులు చేసుకునే పేదలం నెలల తరబడి నీళ్లకు




ఇబ్బందులు పడుతున్నామని నీటి సమస్యను వెంటనే తీర్చాలని ఈ సందర్భంగా ప్రజలు కమిషనర్‌ని కోరారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య నాయకులు బి.కృష్ణయ్య, జి.మధుసూదన రావు, స్థానిక సిపిఎం నాయకులు మేడా వెంకటేశ్వర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ : ఎమ్మెల్యే కావ్య




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి ముసునూరులో ఉన్న టీడీపీ కార్యాలయంలో సోమవారం సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కావ్య మాట్లాడుతూ.. ఇప్పటివరకు సీఎం సహాయ నిధికి 1250 మంది దరఖాస్తులు చేసుకోగా అందులో 921 మందికి మొత్తం 7కోట్ల 42లక్షల విలువైన చెక్కులను అందజేశామని తెలిపారు. కొత్తగా మరో 59 మందికి 15లక్షల 95 వేల సహాయ నిధిని మంజూరు చేసినట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవారికి సీఎం సహాయనిది అందజేస్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశీస్సులతో కావలి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ నూతన నూతన సంవత్సరం మరియు సంక్రాంతి పండుగను రాష్ట్ర ప్రజలు ఆనందంగా ఘనంగా జరుపుకున్నారని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా సాంస్కృతిక సాంప్రదాయాలకు విఘాతం కలగలేదని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు శాంతి భద్రతలు స్వేచ్ఛతో పండుగలు జరుపుకునే వాతావరణంలో కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సేవా దృక్పథంతో జన్మదిన వేడుకలు

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని మానసిక వికలాంగుల కేంద్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ జడ్పిటిసి సభ్యులు మందల వెంకట శేషయ్య జన్మదిన వేడుకలు సేవా దృక్పథంతో నిరాడంబరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర బూత్ కన్వీనర్ వడ్లమూడి నరేష్ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెంకట శేషయ్య మానసిక వికలాంగుల మధ్య కేక్ కట్ చేసి, వారికి భోజన ప్లేట్లు, పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మానసిక వికలాంగులతో పాటు మండలంలోని పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, బంధువులు, శ్రేయోభిలాషులు పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకట శేషయ్య మాట్లాడుతూ.. నరేష్ నాయుడు ఆధ్వర్యంలో మానసిక వికలాంగుల కేంద్రంలో తన పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తన ప్రతి జన్మదినాన్ని నిరాడంబరంగా పేదలు, అశక్తుల మధ్య జరుపుకోవడం తనకు ఆత్మసంతృప్తిని ఇస్తుందని చెప్పారు. తమ నాయకుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి స్ఫూర్తితో పార్టీ కోసం నిబద్ధతతో కృషి చేస్తానని తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనపై



ప్రజలు అసంతృప్తితో ఉన్నారని వ్యాఖ్యానించారు. పార్టీ పటిష్టత కోసం సమిష్టిగా రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తామని స్పష్టం చేశారు. తన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన నరేష్ నాయుడుతోపాటు వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయో భిలాషులందరికీ వెంకట శేషయ్య కృతజ్ఞతలు తెలిపారు.

# పశువైద్య శిబిరాలను పాడి రైతుల ఉపయోగించుకోవాలి



## నెల్లూరు సంయుక్త సంచాలకులు డాక్టర్ నాగమణి

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** ఈనెల 31 వరకు గ్రామాల్లో జరగనున్న పశు వైద్య శిబిరాలను పాడి రైతులు ఉపయోగించుకోవాలని పశువైద్యశాల నెల్లూరు సంయుక్త సంచాలకులు డాక్టర్ నాగమణి, పొదలకూరు సహాయ సంచాలకులు డాక్టర్ కే అరుణ కోరారు. సోమవారం మండలంలోని తాటిపర్తి గ్రామంలోని పశువైద్యశాల ఏర్పాటు చేసిన పశు ఆరోగ్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పశు ఆరోగ్య శిబిరాల్లో పెద్ద పశువులకు, సన్నజీవాలకు, నట్టల నివారణ, బొబ్బర్ల టీకాలు వేస్తున్నామన్నారు. ఈ శిబిరంలో పశువులకు కృత్రిమ గర్భధారణ పరీక్షలు నిర్వహించారు. 332 గేదెలకు 135 దూడలకు నట్ట నివారణ చేశారు. ఈ సందర్భంగా ఈ పశు ఆరోగ్య శిబిరాలను రైతుల సద్వినియోగం చేసుకొని, రాష్ట్ర ప్రభుత్వం కల్పించే పశు బీమా పథకాన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలనుకున్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీతో అందజేసే లింగ నిర్ధారణ వీర్యాన్ని పశువులకు వేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పల్లారపు కృష్ణ, తాటిపర్తి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ శివతేజ రెడ్డి పాల్గొన్నారు.

# రైతులకు ఉచిత జింక్‌సల్ఫేట్ పంపిణీ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలానికి చెందిన పలువురు రైతులకు సోమవారం మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు జింక్ సల్ఫేట్‌ను పంపిణీ చేశారు. మండలంలో భూసార పరిక్షల అనంతరం అవసరంగా గుర్తించిన 642మంది రైతులకు జింగ్‌సల్ఫేట్‌ను పంపిణీ చేశామని ఆయన తెలిపారు. తమ కార్యాలయంలో ఈపంపిణీ జరిగింది. ప్రభుత్వం ఉచితంగా సమకూర్చిన జింక్‌సల్ఫేట్ ముడి జింక్, స్ప్రే జింక్‌గా పంపిణీ చేవామన్నారు. జింక్‌లోపం ఉన్న గుర్తించబడిన పొలాల రైతులకు అందజేశామన్నారు. ఈ జింక్‌సల్ఫేట్‌ను వాడదితే భూములు సారవంతంగా మారతాయని కిషోర్‌బాబు పేర్కొన్నారు. రైతులందరూ తమ పొలాల్లో భూసారపరిక్షలు తప్పకుండా చేయించుకోవాల్సి ఉందని, తద్వారా ఎలాంటి పోషకలోపాలున్నయో వెల్లడవుతుందని, తదను గుణంగా ఎరువులు వినియోగించుకోవచ్చని కిషోర్‌బాబు పేర్కొన్నారు.

# ఎర్రచందనం దుంగల స్వాధీనం

- వాహనం వదిలి ముగ్గురు వ్యక్తుల పరారీ
- గాలింపు చేపట్టిన పోలీసులు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి రేంజ్ పరిధిలోని ఆర్లపడియ అటవీ ప్రాంతం నుంచి అక్రమంగా తరలిస్తున్న ఎర్రచందనం దుంగలు, వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొన్న సంఘటన ఆదివారం అర్ధ రాత్రి చోటుచేసుకొంది. వివరాల మేరకు ఆర్లపడియ అటవీ ప్రాంతానికి సమీపంలో ఉన్న భైరవకోన కొండ ప్రాంతంలో కూలీలు ఎర్రచందనం చెట్లను నరికి అక్కడే డంప్ చేసి రవాణా చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఆదివారం సెలవు కావడంతో ఎర్రచందనం దుంగలను తరలించేందుకు ఉపక్రమించారు. దీంతో వాహనాన్ని రాత్రి సమయంలో అడవిలోకి తీసుకెళ్లారు. ఆ మార్గంలో గెట్టిబోయిన రమణయ్య తన జీవాల దొడ్డిని ఏర్పాటు చేసుకొని ఉన్నాడు. వాహనం అడవిలోకి వెళ్లడంతో జీవాలను చోరీ చేసే ముఠా వచ్చారేమోనన్న అనుమానంతో అతని కుమారులు శ్రీను, వెంకటయ్యలు వాహనం వెళ్లిన మార్గంలో కొంతదూరం వెళ్లారు. వాహనం మరీ దూరం వెళ్లడంతో వారు గ్రామస్తులకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. దీంతో సుమారు పది మంది వెళ్లి రోడ్డుకు అడ్డంగా వాహనాలు పెట్టారు. కొంత సమయం తరువాత వాహనం ఎర్ర చందనం దుంగలను వేసుకొని రావడంతో అడ్డగించారు. ఈ క్రమంలో వాహనాన్ని అక్కడే వదిలేసి అందులో ఉన్న ముగ్గురు వ్యక్తులు పరారయ్యారు. గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించడంతో సీఐ ఎన్.వెంకటరావు, ఎస్ఐ అల శ్రీనులు తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని సుమారు 30 ఎర్రచందనం దుంగలతోపాటు, వాహనాన్ని స్వాధీనం చేసుకొన్నారు. పరారీలో ఉన్న వారి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

## చేపల చెరువు బహిరంగ వేలం

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రూరల్ మండలం, కందమూరు గ్రామ పంచాయతీలోని కందమూరు చేరువులో చేపలు పట్టుకోను టకు లీజు హక్కునకు 1435వ ఫసలీకి సంబందించి తేది **24-01-2026** శనివారం మధ్యాహ్నం **2.00** గంటలకు పంచాయతీ కార్యాలయం నందు బహిరంగ వేలం నిర్వహించబడును. ఇందులో పాల్గొనదలచిన వారు పంచాయతీ నిర్ణయించిన ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనవలెను. తదుపరి సమాచారం కోసం పంచాయతీ కార్యదర్శి పని వేళల్లో సంప్రదించగలరు.

| చెరుకూరు అరుణమ్మ | వినుకొండ ప్రసాద్ |
| --- | --- |
| సర్పంచ్, కందమూరు గ్రామ పంచాయతీ | కార్యదర్శి, కందమూరు గ్రామ పంచాయతీ |
| సెల్ : 9912131103 | సెల్: 9848069570 |

## చేపల చెరువు బహిరంగ వేలం

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రూరల్ మండలం, ములుముడి గ్రామ పంచాయతీలోని సిద్ది చేరువులో చేపలు పట్టుకోనుటకు లీజు హక్కునకు 1435వ ఫసలీకి సంబందించి తేది **24-01-2026** శనివారం ఉదయం **11.00** గంటలకు పంచాయతీ కార్యాలయం నందు బహిరంగ వేలం నిర్వహించబడును. ఇందులో పాల్గొనదలచిన వారు పంచాయతీ నిర్ణయించిన ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనవలెను. తదుపరి సమాచారం కోసం పంచాయతీ కార్యదర్శి పని వేళల్లో సంప్రదించగలరు.

| కుండా కరుణాకర్ | వి.శివ కుమార్ |
| --- | --- |
| సర్పంచ్, ములుముడి గ్రామ పంచాయతీ | కార్యదర్శి, ములుముడి గ్రామ పంచాయతీ. |
| సెల్ : 9398932920 | సెల్ : 9704252164 |

# అన్ని డివిజన్లలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

## ఇన్‌చార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో ప్రతి రోజూ ఫాగింగ్ ప్రక్రియను అమలు చేస్తూ, ఆయిల్ బాల్స్ పిచికారి, డ్రైను కాలువల పూడికతీత తదితర కార్యక్రమాలతో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నామని ఇంచార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్ తెలియజేశారు. కమిషనర్ వైఓ నందన్ నెల్లూరు నగర పాలక సంస్థ పబ్లిక్ హెల్త్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సోమవారం నిర్వహించారు. సమీక్ష సమావేశంలో టిడిపి రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ మేయర్ మాట్లాడుతూ.. పట్టణ పురపాలక శాఖ మంత్రి నారాయణ, రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిల ఆలోచనల మేరకు నగరవ్యాప్తంగా దోమల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై అందరి అభిప్రాయాలను చర్చించి ప్రణాళికలను రూపొందించేందుకు సమావేశాన్ని నిర్వహించామని తెలిపారు. నగర వ్యాప్తంగా దోమల నివారణతో పాటు వీధి కుక్కల నియంత్రణ, రోడ్లపై పశువుల సంచారం, ప్రజలను ఇబ్బంది పెట్టే కోతుల సంచారం అంశాలపై పటిష్టమైన కార్యాచరణను రూపొందించి, స్థానిక కార్పొరేటర్‌లను సమన్వయం చేసుకుంటూ అమలు చేయనున్నామని స్పష్టం చేశారు. టీడీపీ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు లోకేష్, నారాయణ, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిల సహకారంతో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అత్యంత వేగవంతంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అయితే దోమలతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతూ రూరల్ కార్యాలయంలో నిర్వహించే ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రధాన సమస్యగా ఈ అంశాన్ని తెలియజేస్తున్నారని వివరించారు. నగరపాలక సంస్థ శానిటేషన్ విభాగం ఆధ్వర్యంలో ప్రణాళికబద్ధంగా దోమల నిర్మూలనకు చర్యలను అత్యంత వేగవంతంగా తీసుకునేలా అధికారులతో సమీక్షించమని తెలిపారు. స్థానిక సమస్యలపై కార్పొరేటర్లకు లేదా రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం వాట్సాప్ నెంబర్‌కు సమాచారం అందిస్తే తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కమిషనర్ వైఓ. నందన్ మాట్లాడుతూ.. నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని 54 డివిజన్లను 9 జోన్లుగా విభజించి దోమల నిర్మూలనకు శానిటేషన్ సిబ్బంది ద్వారా ప్రత్యేక కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించేందుకు నిర్ణయించామని తెలిపారు. నూతనంగా కొనుగోలు చేసిన 50 ఫాగింగ్ మిషన్లతోపాటు గతం నుంచి వినియోగిస్తున్న భారీ ఫాగింగ్ మిషన్లు కూడా ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతిరోజు డివిజన్ల వారీగా క్షేత్రస్థాయిలో జరిపే డ్రైను కాలువలలో దోమల మందు పిచికారి, ఫాగింగ్ ప్రక్రియ పూర్తి వివరాలను కార్యాలయంలోని ఉన్నతాధికారులు తప్పనిసరిగా పర్యవేక్షించేలా చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. అన్ని డివిజన్లలో క్రమం తప్పకుండా డ్రైన్ కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులను చేపట్టాలని, ఖాళీ స్థలాలలో చేరిన మురుగునీటిని యజమానులు తొలగించేలా, తడి పొడి వ్యర్థాలను విడివిడిగా సేకరించేలా సిబ్బందిని పర్యవేక్షిస్తామని కమిషనర్ వివరించారు. ఈ సమావేశంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, మలేరియా విభాగం డాక్టర్ జిజియా, వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్మోహన్, శానిటేషన్ సూపర్వైజర్లు, ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# డేటా విశ్లేషణలో నైపుణ్యాలతో అంతర్జాతీయ అవకాశాలు

## వీఎస్‌యూలో వారం రోజుల జాతీయ స్థాయి శిక్షణ



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** డేటా విశ్లేషణ, విజువలైజేషన్ నైపుణ్యాలు సాధిస్తే విద్యార్థులు, పరిశోధకులకు అంతర్జాతీయ స్థాయిలో విస్తృత అవకాశాలు లభిస్తాయని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (వీఎస్‌యూ) వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు తెలిపారు. విక్రమ సింహపురి యూనివర్సిటీలోని పర్యాటక నిర్వహణ మరియు గణాంకాల విభాగం ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్ (పీఎం-ఉష) నిధుల సహకారంతో 'డేటా విశ్లేషణ, విజువలైజేషన్ కోసం 'ఆర్' ప్రోగ్రామింగ్, ఏఎంఓఎస్' పై నిర్వహిస్తున్న జాతీయ స్థాయి ఒకవారం శిక్షణా కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి వీసీ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.. డిజిటల్ యుగంలో డేటా ఆధారిత నిర్ణయాలు పరిశోధన, పరిశ్రమలు, మేనేజ్‌మెంట్ రంగాల్లో కీలకంగా మారాయని అన్నారు. 'ఆర్' ప్రోగ్రామింగ్, ఏఎంఓఎస్ వంటి ఆధునిక సాఫ్ట్‌వేర్‌లపై అవగాహన పెంచుకోవడం ద్వారా విద్యార్థులు గ్లోబల్ స్థాయిలో పోటీ పడగలరని పేర్కొన్నారు. పీఎం-ఉష పథకం ద్వారా విశ్వవిద్యాలయంలో మౌలిక వసతులు, అకడమిక్ ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని తెలిపారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ (ఇన్‌చార్జ్) డాక్టర్ కె.సునీత మాట్లాడుతూ.. నేటి ఉద్యోగ ప్రపంచంలో కేవలం సిద్ధాంత జ్ఞానం సరిపోదని, ప్రాయోగిక సాంకేతిక నైపుణ్యాలు తప్పనిసరిగా అవసరమని అన్నారు. ఈ తరహా శిక్షణా కార్యక్రమాలు విద్యార్థులు, పరిశోధకుల్లో విశ్లేషణ సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా జాతీయ స్థాయి విద్యాసంస్థల నుంచి వచ్చిన నిపుణులు కీలకోపన్యాసాలు అందించారు. ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎస్ఐ), చెన్నైకి చెందిన డాక్టర్ సుధీశ్ కుమార్ కట్టుమన్నిల్ 'ఆర్' ప్రోగ్రామింగ్ ద్వారా సంక్లిష్ట డేటాను సులభంగా విశ్లేషించే విధానాలను వివరించారు. ఏఎంఓఎస్ ద్వారా స్ట్రక్చరల్ ఈక్వేషన్ మోడలింగ్ వంటి ఆధునాతన పరిశోధనా పద్ధతులను అమలు చేయవచ్చని చెప్పారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ), తిరుచిరాపల్లికి చెందిన డాక్టర్ మలొలన్ సుందరరామన్ మేనేజ్‌మెంట్ రంగంలో డేటా ఆధారిత నిర్ణయాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సాఫ్ట్‌వేర్‌ల వినియోగం పరిశోధన ఫలితాల ఖచ్చితత్వాన్ని మరింత పెంచుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న పీఎం -ఉష సమన్వయకర్త ప్రొఫెసర్ జి.విజయ ఆనంద కుమార్ బాబు మాట్లాడుతూ.. ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపడితే విద్యార్థుల ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమానికి యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సిహెచ్. విజయ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పీఎం-ఉష కార్యాచరణ సమన్వయకర్త డాక్టర్ కోట నీలామణి కాంత, సహ సమన్వయకర్తలు ప్రొఫెసర్ కెవిఎస్ఎన్ జవహర్‌బాబు, డాక్టర్ పి.సుజాత, డాక్టర్ ఆర్‌విఐఎస్ నాగభూషణ రావు, డాక్టర్ ఎం.త్యాగరాజు, ఎం.విక్రమ్ కుమార్, డాక్టర్ చీర్ల ప్రసూనతోపాటు అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### మేకపాటి విక్రమ్ రెడ్డి, కాకాణిని కలిసిన

## మండల వైసీపీ అధ్యక్షులు పిచ్చిరెడ్డి

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** వైసీపీ జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రంరెడ్డిని నెల్లూరులో అనంతసాగరం మండలం వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు బిజీవేముల పిచ్చిరెడ్డి మర్యాదపూర్వకంగా సోమవారం కలి శారు. ఈ సందర్భంగా మేకపాటి విక్రంరెడ్డి, కాకాని గోవర్ధన్ రెడ్డిని ఘనంగా సన్మానించి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.





## జీఎం, ఆర్ఎంలకు ఘన స్వాగతం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలం కావలి ఎడవల్లి గ్రామంలో కెనరా బ్యాంకు పునర్నిర్మాణం ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన తిరుపతి సర్కిల్ జనరల్ మేనేజర్ పాండురంగ మితుంతయ్య, నెల్లూరు రీజనల్ మేనేజర్ అడారి నాగరాజులను ఘన స్వాగతం పలికారు. బ్యాంక్ మేనేజర్ బి.తిలక్, జిల్లా తెలుగు యువత మాజీ అధ్యక్షులు గ్రామ నాయకులు ఏలూరి మాలాద్రి నాయుడు గ్రామస్తులు ఖాతాదారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జీఎం, ఆర్ఎంలను శాలువా కప్పి బొకే అందజేసి సత్కరించారు.

## సాగరంలో యోగి వేమన జయంతి



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన అనంతసాగరంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్ ఆధ్వర్యంలో యోగి వేమన జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా యోగి వేమన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాతాళపల్లి గ్రామ సర్పంచ్ బిజి వేముల ఓబుల్‌రెడ్డి, మండల కార్యాలయం టైపిస్ట్ శశికళాధర్ శర్మ, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు తిరుపతయ్య, రమణరావు, ఆంజనేయులు, కార్యాలయ సిబ్బంది జాకీర్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన చట్టంతో ఉపాధి కూలీలకు నష్టం




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన చట్టం వల్ల గ్రామీణ ప్రాంత కూలీలకు తీవ్ర స్థాయిలో నష్టం వస్తుందని మండల సిపిఎం నాయకులు గడ్డం అంకయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని బ్రహ్మదేవి, పంటపాలెం, ఈపూరు గ్రామాల్లో ఇంటింటికి ఉపాధి ప్రచార ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఉపాధి హామీ కూలీలకు కరపత్రాలు అందజేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని యథాతథంగా కొనసాగిస్తూ నూతన చట్టాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మేకపాటిని కలిసిన మెట్టుకూరు



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిని సోమవారం నెల్లూరులోని మేకపాటి నివాసంలో ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మెట్టుకూరు సుబ్బారెడ్డి కలిశారు. ఈ సందర్భంగా మేకపాటి విక్రం రెడ్డిని ఘనంగా సన్మానించి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 41 అర్జీలు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నెల్లూరు నగర పాలక సంస్థ ఇన్‌చార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కమిషనర్ వైఓ నందన్‌లు పాల్గొని అర్జీ దారుల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ మేయర్ మాట్లాడుతూ.. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని ప్రజలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న వాటి పరిష్కారానికై ప్రజా సమస్యల పరిష్కార వేదికను సందర్శించాలని సూచించారు. పరిష్కారమయ్యే సమస్యలను నిర్దేశించిన గడువులోపు పూర్తి చేసేందుకు నగరపాలక సంస్థ కమిషనర్‌తోపాటు ఇతర ఉన్నతాధికారులు అందరూ కృషి చేస్తారని వివరించారు. నిర్దేశించిన గడువులోపు అన్ని సమస్యలకు పరిష్కారాలను అందించాలని, పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగం అధికారులకు మేయర్ సూచించారు. పట్టణ, పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిల సారధ్యంలో వివిధ అభివృద్ధి పనులను చేపడుతున్నామని, నెల్లూరు నగర పాలక సంస్థను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా సహకరించాలని ఇన్‌చార్జ్ మేయర్ ఆకాంక్షించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. అర్హులైన లబ్ధిదారులందరూ టిడ్కో గృహాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నోటీసులు ఇచ్చినప్పటికీ గృహాలకు రిజిస్ట్రేషన్ చేసుకోకుండా స్వాధీనం పొందని టిడ్కో గృహాలను అర్హులైన ఇతరులకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 ద్వారా అందజేస్తామని కమిషనర్ ప్రకటించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నక్ష ప్రాజెక్ట్ సర్వేకు ప్రజలందరూ సహకరించి వారికి సంబంధించిన ఆస్తి ధృవీకరణ పత్రాలను సర్వే చేస్తున్న సిబ్బందికి అందజేయాలని కమిషనర్ సూచించారు. నక్ష సర్వే పూర్తి అయిన తర్వాత ఆస్తులకు సంబంధించి యాజమాన్యపు హక్కు పత్రాలను అందజేస్తామని కమిషనర్ తెలిపారు. ఆస్తి పన్ను, ఖాళీ స్థలం పన్నులను చెల్లించి నగరా వ్యాప్తంగా జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులలో భాగస్వాములు కావాలని, నిర్దేశించిన సమయంలోపు పన్నులను చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కమిషనర్ సూచించారు. అనధికార లేఔట్ల లోని ప్లాట్ల యజమానులు, పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులను అతిక్రమించి నిర్మాణాలు చేపట్టిన భవన యజమానులు ఎల్ఆర్ఎస్, బి.పి.ఎస్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, పథకాల ఆవశ్యకతపై అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. వీధి శునకాల నియంత్రణలో భాగంగా ప్రతిరోజు స్పెషల్ డ్రైవ్ ద్వారా అన్ని డివిజన్లలో శునకాలను పట్టి పాత మున్సిపల్ కార్యాలయంలోని ఏబీసీ సెంటర్ ద్వారా శస్త్ర చికిత్సలు చేయిస్తున్నామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో విభాగాల వారీగా టిడ్కో హౌసింగ్ 17, టౌన్ ప్లానింగ్ 12, రెవెన్యూ 2, ఇంజనీరింగ్ 5, పబ్లిక్ హెల్త్ 3, ఆప్కాస్ 2, మొత్తం 41 వినతులను కమిషనర్ స్వీకరించారు. కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రహంతు జానీ, ఈఈ శేషగిరి రావు, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, పట్టణ ప్రణాళికా విభాగం ఇంచార్జ్ సిటీ ప్లానర్ రఘు నాథ రావు, మేనేజర్ రాజేశ్వరి, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వీబీజీ రామ్ జి చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి : సీపీఎం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** పని హక్కును కాపాడుకోవాలంటే, విబిజీ రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఇంటింటి ప్రచారం 2వ రోజు నెల్లూరు రూరల్ మండలంలోని పాత వెల్లంటి గ్రామంలో ఇంటింటికి కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో విబిజి రాంజీ చట్టం తీసుకొని రావడం వల్ల ఉపాధి కార్మికులకు పని హక్కు కోల్పోతున్నారని, గ్రామీణ ప్రాంతాలలోని కూలీలు పనులు దొరక్క వలసలు పోయే ప్రమాదం ఏర్పడనుందని కేంద్ర ప్రభుత్వం 60శాతం నిధులకు తగ్గించుకోవడం అంటే తన బాధ్యత నుంచి తప్పించుకునేందుకు రాష్ట్రాలపై భారాలు మోపేందుకు సిద్ధమవుతున్నారని కాబట్టి వివిజి రాంజీ చట్టాన్ని వెంటనే రద్దుచేసి గతంలో ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు మండల కార్యదర్శి పూడిపర్తి జనార్ధన్ మండల కమిటీ సభ్యులు పి.చెంచయ్య, అట్లా అనిల్, పాదర్తి మస్తానయ్య, పల్లవరపు సుబ్రహ్మణ్యం, పీ.మస్తాన్, అంజయ్య, రాపూరు. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ క్రీడాకారులకు క్రీడా పరికరాలు అందజేత



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ప్రతిభవంతులైన దివ్యాంగులను క్రీడా పరంగా చైతన్యవంతులు చేయడానికి పవర్ యూత్ స్వచ్ఛంద సేవా సొసైటీ సహకారం ఎల్లవేళలా ఉంటుందని సొసైటీ వ్యవస్థాపకులు కోగిలి రమేష్ రాజ్ అన్నారు. నెల్లూరు ఎస్సీ సుబ్బారెడ్డి స్టేడియంలో ఆదివారం దివ్యాంగ క్రీడాకారులకు అవసరమైన వాలీబాల్ 4, వాలీబాల్ నెట్ 1, షాట్ ఫుట్ బాల్ 1లను పవర్ యూత్ స్వచ్ఛంద సేవా సొసైటీ ఆధ్వర్యంలో అందజేశారు. ముందుగా దివ్యాంగ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారితో కలిసి కాసేపు వాలీబాల్ ఆడారు. అనంతరం పవర్ యూత్ స్వచ్ఛంద సేవా సొసైటీ వ్యవస్థాపకులు రమేష్ రాజ్ మాట్లాడుతూ.. దివ్యాంగ క్రీడాకారులను ప్రోత్సహించేలా తమ వంతు సహకారం ఎల్లవేళలా అందజేస్తామని తెలిపారు. తన పుట్టినరోజును పురస్కరించుకొని దివ్యాంగ క్రీడాకారులకు అవసరమైన క్రీడా పరికరాలను అందజేయడం సంతోషంగా ఉందన్నారు. శరీరానికి వైకల్యం ఉన్నా మానసికంగా, దృఢంగా దివ్యాంగ క్రీడాకారులు పలు రకాల క్రీడలలో ముందు ఉండడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. ఫిబ్రవరి 9వ తేదీన వైజాగ్‌లో జరగనున్న నేషనల్ లెవెల్ సిట్టింగ్ వాలీబాల్‌లో నెల్లూరు జట్టు విజయం సాధించాలంటూ ఆకాంక్షించారు. తమ వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ముని వెంకట సూర్య, సభ్యులు సాయి, బాలాజీ, సురేష్, అనిల్, సాయి తేజ, రమేష్, నెల్లూరు డిజేబుల్ స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, వీల్ చైర్ రగ్బీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ జక్షు. బాబు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రంజేష్ కుమార్, స్పోర్ట్స్ డైరెక్టర్ మహబూబ్ సాహెబ్ (డౌలాభాష), వీల్ చైర్ క్రికెట్ నేషనల్ ప్లేయర్ కంబాపు పెంచలయ్య, నెల్లూరు డిజేబుల్ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు, వాలీబాల్ నెల్లూరు టీం సభ్యులు రాజేష్, సుబ్రహ్మణ్యం, సుధీర్, కమలాకర్, ముత్తుకూరు శ్రీనువాసులు, వెంకటరమణ, వెంకట్, కృష్ణ ప్రసాద్, సాయి గౌతమ్, జి.శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, వలిపి శ్రీనువాసులు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీలో యోగి వేమన జయంతి వేడుకలు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో యోగి వేమన జయంతిని జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనం అరుణమ్మ మాట్లాడుతూ.. తెలుగు జాతికి గర్వకారణమైన మహాకవి యోగి వేమన జయంతిని ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. వేమన 17వ శతాబ్దానికి చెందిన తత్వవేత్త, సామాజిక సంస్కర్త, ప్రజాకవి ఆయన చెప్పిన పద్యాలు సులభమైన భాషలో, లోతైన అర్థంతో నేటికీ మనకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా యోగి వేమన జయంతి వేడుకలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక నెల్లూరు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నెల్లూరు పట్టణంలో మాగుంట లేఔట్ అనిల్ గార్డెన్స్‌లో యోగి వేమన జయంతి వేడుకలు ఘనం గా జరిగాయి. వేమన సాక్షాత్ భగవం తుడని, వేమన పద్యాలలో ఆత్మజ్ఞానమే ఇమిడి ఉన్నది అని, ఆత్మజ్ఞానంను పద్య రూపంలో అందించడానికి ఎన్నో శ్రమలు ఓర్చుకున్నారని తెలిపారు. పలువురు వక్తలు కే.శివకృష్ణ, సిహెచ్ రామకృష్ణారెడ్డి, అరుణ్ కుమార్, ప్రదీప్, పెంచాలరత్నం, ఖాదర్ భాష లు వేమన పద్యాలు గొప్పతనంను వివరించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి యోగి వేమన భగవాన్ ప్రతిమ పల్లకీ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక- నెల్లూరు కమిటీ అధ్యక్షుడు, సభ్యులు డి.సురమౌళి, కె.వి రత్నం, బి.రఘురామయ్య, సిహెచ్ లక్ష్మయ్య పాల్గొన్నారు. చిత్తూరు తిరుపతి, ప్రకాశం, నెల్లూరు, పల్నాడు జిల్లాల నుండి అనేక మంది ప్రబోధ సేవా సమితి సభ్యులు వచ్చి పాల్గొన్నారు. దేవుడే మనిషిగా అవతరించి మనిషిగా జన్మిస్తే ఆయనను భగవంతుడు అని అంటామని అలాంటి భగవంతుడే వేమన అని ఆయనను అందరూ దైవంగా గుర్తించాలని, వేమన పద్యాలలో భగవద్గీత జ్ఞానమే ఉంది కాబట్టి సాక్షాత్తు భగవంతుడే అని ఊరిలోని వారందరికీ తెలుపుటకు ఈ ఊరు ఎరిగింపు (ఊరేగింపు) కార్యక్రమం చేస్తున్నామని ప్రబోధ సేవా సమితి సభ్యులు తెలిపారు.

## మూరంరెడ్డి నివాసంలో మంత్రికి తేనేటి విందు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని పొంగూరు గ్రామంలో పలు కార్యక్రమాలకు హాజరైన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కార్యక్రమాల ప్రారంభోత్సవం, సభ వేదిక ప్రసంగం అయిన తర్వాత గ్రామానికి చెందిన మూరంరెడ్డి రమణారెడ్డి, దొరసానమ్మ ఇంటికి వచ్చారు. వీరి కుమార్తె తెలుగు నాడు అంగన్వాడి డ్వాక్రా మహిళా సాధికారిక జిల్లా అధ్యక్షురాలు మల్లు స్వాతిరెడ్డి ఆహ్వానం మేరకు వీరి ఇంటికి హాజరై ఈ తేనేటి విందు స్వీకరించి వారితో కొంతసేపు సంతోషంగా మాట్లాడి అనంతరం అక్కడనుండి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు వారి కుటుంబ సభ్యులైన మూరంరెడ్డి వెంకట సుబ్బారెడ్డి కూడా హాజరయ్యారు. తమ ఆహ్వానంతో తమ ఇంటికి వచ్చిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని స్వాతి రెడ్డి, వారి తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు.

# కలగోళ్ల శాంభవి తెప్పోత్సవానికి అంతరాయం

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో కలుగోళ్ల శాంభవి తెప్పోత్సవం 1956వ సంవత్సరంలో జరిగింది. అయితే అప్పటి కొన్ని కలుషిత వాతావరణం వలన కావలి శివాలయం కోనేరు వద్ద జరిగే తెప్పోత్సవంలో ఆ కోనేరులో మురికి నీరు డ్రైనేజీ వాటర్ చేరడం వల్ల ఆ కోనేరు కలుషితమైపోయి ఉంటుందని గ్రహించిన ఆలయ అర్చకులు పెద్దలు తెప్పోత్సవం నిర్వహించే భక్తులు ఆలోచించి దాన్ని అప్పటికీ వాయిదా వేయడం జరిగినట్లు సమాచారం. అయితే 1956 నుండి 2026 అంటే సుమారు 70 సంవత్సరాల తర్వాత ప్రస్తుత తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే, కొంతమంది భక్తులు, దాతలు, అర్చకులతో కలిపి సమీక్ష సమావేశం నిర్వహించి దానికి సంబంధించిన పూర్తి ఖర్చులు, బాధ్యతలు కొంతమందికి అప్ప చెప్పడం జరిగినది. అయితే వారిలో వారికి విభేదాలు, ఆధిపత్య పోరు యుగోలు అడ్డు వచ్చాయి. అనంతరం తెలుగుదేశం పార్టీలోనే కొన్ని అంతర్గత విభేదాల వలన ఈ తెప్పోత్సవం ఆగిపోయినట్లు సమాచారం. ఏది ఏమైనాప్పటికీ కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అందరి సమన్వయంతో నిర్వహించాల్సిన ఈ కార్యక్రమాన్ని అర్ధాంతరంగా ఆపివేయడం వలన కావలి పట్టడానికి అరిష్టం జరగనున్నాయా.? అరిష్టం జరిగితే బాధ్యతలు ఎవరు వహిస్తారు.? ఈ విషయంపై కావలి పట్టణంలో పలు ప్రదేశాలలో చర్చ బహుగా సాగుతుంది. అయితే పై విషయాలను దృష్టిలో పెట్టుకొని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు ఆలయ ఉభయ కర్తలు, ఆలయ ఈఓ ఈ తెప్పోత్సవ కార్యక్రమాన్ని రద్దు చేయబడినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో ఆధిపత్య పోరుతో తెప్పోత్సవ కార్యక్రమానికి బ్రేక్ పడినట్లు సమాచారం. అయితే కావలి పట్టడానికి అరిష్టం ఏ రూపంలో సంభవిస్తుందో.. తెలియదని విశ్లేషకులు భావిస్తున్నారు.

**కావలి**

**కలగోళ్ల శాంభవి తెప్పోత్సవానికి అంతరాయం.. పట్టణానికి అరిష్టం వచ్చునా.. కలుగోళ్ల శాంభవి అమ్మవారి తెప్పోత్సవం 1956లో జరిగింది. 70 సంవత్సరాల తర్వాత మరల కావలిలో తెప్పోత్సవం జరిగేందుకు సన్న హాలు జరిగాయి. అయితే ఈ తెప్పోత్సవం ఆధిపత్యం పోరుతో ఆగినదా.? లేక తెలుగుదేశం పార్టీలో అంతర్గత కలహాల వలన ఆగినదా.? ఏది ఏమైనా ప్పటికీ 70 సంవత్సరాల తర్వాత ఈ తెప్పోత్సవ జరగక పోవడం వలన కావలికి అరిష్టం జరగనున్నదా.? అరిష్టం జరిగితే కావలి పట్టణం పరిస్థితి ఏమిటి.? కావలి పట్టణ ప్రజల్లో అంతర్మదనం..**



# పౌష్టిక ఆహారంతో.. క్యాన్సర్ బాధితుల్లో ధైర్యం..




## అబైండింగ్ హోప్ ట్రస్ట్ డైరెక్టర్ నిర్మల్ కుమార్

**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** బలవర్ధక పోషక విలువలు కలిగిన పోష్టికాహారం తీసుకోవడం వల్ల క్యాన్సర్ బాధిత రోగుల్లో మానసిక రుగ్మతలు దూరం కావడంతోపాటు వ్యాధిని జయించాలన్న సంకల్పానికి ధైర్యం తోడవుతుందని అబైండింగ్ హోప్ ట్రస్ట్ డైరెక్టర్ నిర్మల్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం అబైడింగ్ హోప్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది క్యాన్సర్ బాధితులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ డైరెక్టర్ నిర్మల్ కుమార్ మాట్లాడుతూ.. 'క్యాన్సర్‌తో పోరాటం శరీరానికి మాత్రమే పరిమితం కాదని, అది మనస్సు, ధైర్యంతో కూడిన యుద్ధమన్నారు. ఈ ప్రయాణంలో మీరు ఒంటరివారు కాదని, మీతో కలిసి నిలబడే మనుషులు, సేవా సంస్థలు, భగవంతుడు అండగా ఉన్నారని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ కమీషనర్ సత్య ప్రకాష్ మాట్లాడుతూ.. 'ఆశను ఎప్పటికీ కోల్పోవద్దని, ఆశ అనేది ప్రతి రోజు ఒక కొత్త అవకాశమేన్నారు. సరైన వైద్యం, పౌష్టికాహారం, సానుకూల ఆలోచనలే క్యాన్సర్‌పై పోరాడే నిజమైన శక్తి' అని సూచించారు. అదేవిధంగా, క్యాన్సర్ హాస్పిటల్ కౌన్సిలింగ్ విభాగం అధినేత కన్యాకుమారి 100 మంది క్యాన్సర్ బాధితులకు వ్యక్తిగత కౌన్సిలింగ్ నిర్వహించి, వారి ఆరోగ్య సమస్యలపై సూచనలు, మార్గదర్శకత్వం అందించారు. డేవిడ్ లివింగ్‌స్టోన్ మాట్లాడుతూ.. 'ప్రతి రోజు భగవంతునిపై విశ్వాసంతో ప్రార్థనలు చేయాలని, ఆ విశ్వాసమే మీకు అంతర్గత బలం' అని తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో క్రాంతి, నిఖిల్, కమల్, రమ, జయ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

### పేదల పక్కా గృహాల నిర్మాణాలు

# ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలి

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** 26 వేల గృహాలు హౌసింగ్ అధికారుల నిర్లక్ష్యానికి బీజేపీ నేతల నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ నేత మిడతల రమేష్ మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లాలో 26వేల పేదల గృహాలను కాంట్రాక్టర్లు నిర్మాణాలు చేపట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత హౌసింగ్‌లో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరిపే వరకు థర్డ్ ఆప్షన్ కింద నిర్మాణాలు నిలిపివేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయాలు మేరకు 26వేల గృహాల రికన్సలేషన్ ప్రక్రియ నిర్వహించమని హౌసింగ్ ఎండి తెలిపారు. కాంట్రాక్టర్‌లు నిర్వహించిన గృహాల లోపాలను రెక్టిఫికేషన్ చేసి నివేదిక పంపమని ఆదేశించారు. నెల్లూరు జిల్లాలో మాత్రం 2022-24 మధ్యకాలంలో స్టీలు సిమెంట్‌ను అధికారులు పక్కదారి పట్టించారు. అవినీతి అధికారులను కాపాడడం కోసం రీ కన్సోలేషన్ ప్రస్తుత అధికారం చేయడం లేదు అవినీతి వాస్తవాలు వెలుగులోకి వస్తాయని రికన్స్ లేషన్ చేయడం లేదు. గ్రామీణ ప్రాంతంలో హౌసింగ్ నిర్మాణాలకు ఉపాధి హామీ పథకం డబ్బులు లబ్ధిదారుల అకౌంట్లో జమ చేయబడ్డాయి. హౌసింగ్ అధికారులు ఆ డబ్బులను వసూలు చేసి కాంట్రాక్టర్లకు అందించవలసి ఉంది. అధికారులు ఆ పనులను కూడా నిలిపివేశారు. నెల్లూరుజిల్లాలో లబ్ధిదారులతోపాటు కాంట్రాక్టర్లు తీవ్రంగా నష్టపోతున్నారు. పేదల పక్కా గృహాలు ఇప్పట్లో ప్రారంభమయ్యేలా కనిపించడం లేదని కలెక్టర్ హిమాన్స్ శుక్లాకు బీజేపీ నేతలు మిడతల రమేష్, కందికట్ల రాజేశ్వరి, పొట్లూరు శ్రీనివాసులు, బైరి శ్రీనివాసులు, సుజన, బుధవరపు బాలాజీ, రఘురామయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐ జన్మదినోత్సవం.. గిరిజనులకు భోజనప్యాకెట్లు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు ఎస్ఐ షేక్ జిలానీ జన్మదినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆయనకు పలువురు పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది, వివిద పార్టీల ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిద ప్రజాసంఘాల ప్రతినిధులు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కాగా ఎస్ఐ జిలానీ తన జన్మదినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఎల్‌ఆర్‌పల్లి గిరిజనకాలనీలో భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. నేరాలఅదుపు, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ తదితర అన్ని అంశాల్లో అత్యంత సమర్ధవంతంగా వ్యవహరించే జిలాని సామాజికసేవలకు కూడా ప్రాధాన్యత ఇస్తూ పలుసందర్భాల్లో ప్రజలకు సేవలందించారు. దాంతోపాటు తన జన్మదినోత్సవం సందర్భంగా గిరిజనకాలనీలో అందరికీ భోజనప్యాకెట్లు అందజేయడం విశేషం, గిరిజనకాలనీవాసులు ఎస్ఐకు జన్మదినశుభాకాంక్షలు తెలిపి కృతజ్ఞతలు కూడా తెలిపారు.

## సాగరంలో ఘనంగా గంధం మహోత్సవం

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన అనంతసాగరం గ్రామంలో శ్రీశ్రీశ్రీ హజరత్ సయ్యద్ షా యూసుఫ్ అలీ షా ఖాదరి రహమతుల్లా అలై వారి 44వ గంధ మహోత్సవ ఆస్థాన యూసుపియా సజ్జ ధనషిన్, పీఠాధిపతి సయ్యద్ హాజీ ఆలీషా ఖాదరి, సయ్యద్ హాలీ ఆలీషా ఖాదరి, (నజీర్ సాహెబ్) సోమవారం ఘనంగా జరిగినట్లు తెలిపారు. తెలిపారు. ఈ సందర్భంగా సాయంత్రం 6 గంటలకు గిలాఫ్ చదివింపులు, అన్నదాన కార్యక్రమం, రాత్రి 10 గంటలకు గొప్ప ఖవాలి పాటకచేరి జరిగినట్లు తెలిపారు. ఈ గంధ మహోత్సవానికి హిందూ ముస్లిం సోదరులు వేలాదిగా పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందగలరని తెలిపారు.

## సాగరంలో ముగిసిన క్రికెట్ టోర్నమెంట్




**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** సంక్రాంతి పండగ పురస్కరించుకొని మండల కేంద్రమైన అనంతసాగరంలోని ఎంసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి సహకారంతో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ముగిసినది. ఈ సందర్భంగా ఎంసీ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా ముజ్జు మొదటి బహుమతి సాధించారు. రన్నర్ గా పాతదేవరాయపల్లి జట్టు రెండో బహుమతి సాధించారు. ఈ క్రికెట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మెట్టుకూరు కృష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శాఖమూరి సుబ్బారావు, అనంతసాగరం ఎంపీటీసీ రాపూరు బుజ్జమ్మ హాజరయ్యారు. మొదటి బహుమతి సాధించిన ముజ్జుకు 35వేల నగదు బహుమతిని మండల పార్టీ అధ్యక్షులు మెట్టుకురు కృష్ణారెడ్డి, రెండవ బహుమతి తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శాఖమూరి సుబ్బారావు, అనంతసాగరం ఎంపీటీసీ రాపూరు బుజ్జమ్మ 20వేల నగదు బహుమతి పాతదేవరాయపల్లి జట్టుకు అందజేశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ సాధించిన క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్, డిప్యూటీ ఎంపీడీవో అంబటి రామచంద్రయ్య, అనంతసాగరం ఎస్సై సూర్య ప్రకాష్ రెడ్డి, అనంతసాగరం మండల మైనార్టీ అధ్యక్షులు రహీం, మాజీ తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు మస్తానయ్య, అనంతసాగరం చెరువు సంఘం అధ్యక్షులు రాపూరు సుబ్బారెడ్డి, లింగగుంట ఉపసర్పంచ్ మెట్టుకూరు సుబ్బారెడ్డి, మండల యువత తెలుగుదేశం నాయకులు మనోజ్‌రెడ్డి, తెలుగుదేశం నాయకులు చల్లా వెంకటరమణారెడ్డి, టోర్నమెంట్ ఆర్గనైజర్స్, క్రీడాకారులు, క్రీడాభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల గుండెచప్పుడు ఎన్టీఆర్

- ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలు ఒక ప్రభంజనం
- సంక్షేమ పథకాలకు, సాగునీటి ప్రాజెక్టులకు ఆద్యుడు ఎన్టీఆర్
- ఆ మహనీయుని ఆశయ సాధనే మా లక్ష్యం
- మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి
- పొంగూరులో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి సభ
- ఎన్టీఆర్ విగ్రహాలను ఆవిష్కరించిన మంత్రి ఆనం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన దివంగత మహానేత నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతిని మర్రిపాడు మండలం పొంగూరు గ్రామంలో ఆదివారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొని ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పొంగూరు ఎస్సీ కాలనీతో పాటు మెయిన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాలను మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆవిష్కరించి ప్రసంగించారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ.. ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలు ఒక ప్రభంజనమని, చరిత్ర మరువని మహానేత ఎన్టీఆర్ అని అన్నారు. ఎన్టీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు ఒక గొప్ప శక్తి, ఒక రాజకీయ సంచలనం. రాజకీయాలను అధికారం కోసం కాకుండా ప్రజాసేవ కోసం అనే భావనను దేశానికి పరిచయం చేసిన మహానేత ఎన్టీఆర్' అని కొనియాడారు. సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లు అనే సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టిన నాయకుడు ఎన్టీఆర్ అని తెలిపారు. తొమ్మిది నెలల్లోనే తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. పేదవాడి కడుపు నింపడమే నిజమైన రాజకీయమని నిరూపిస్తూ రెండు రూపాయల కిలో బియ్యం వంటి చారిత్రాత్మక పథకాలను ప్రవేశపెట్టిన మహానేత ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. భౌతికంగా మన మధ్య లేకపోయినా, ప్రతి తెలుగు వాడి గుండె చప్పుడులో ఎన్టీఆర్ జీవిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. అలాగే చెన్నై ప్రజల దాహార్తి తీర్చేందుకు కండలేరు జలాశయం నుంచి తెలుగుగంగా కాలువను ప్రారంభించిన అపర భగీరథుడు ఎన్టీఆర్ అని, సోమశిల, కండలేరు వంటి నెల్లూరు జిల్లా వరప్రసాదాలకు ఆద్యుడు ఎన్టీఆర్ అని అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు దృఢ సంకల్పంతో ముందుకు తీసుకెళ్తున్నారని, ఎన్టీఆర్ స్ఫూర్తితో సోమశిల హై లెవెల్ కెనాల్‌ను పూర్తి చేసి సోమశిల జలాలను మర్రిపాడు మండలం పొంగూరు రిజర్వాయర్ వరకు తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి ఆనం వెల్లడించారు. ప్రతి కార్యకర్త సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, నారా లోకేష్ యువగళం స్ఫూర్తితో, ఎన్టీఆర్ చూపిన బాటలో పయనించాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. తొలుత పొంగూరు గ్రామంలో ఉపాధి హామీ నిధులు 10లక్షల రూపాయలతో నిర్మించనున్న క్యాటిల్ హాస్టల్ సముదాయానికి మంత్రి ఆనం భూమిపూజ చేశారు. అలాగే 25 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. గ్రామాభివృద్ధికి మౌలిక వసతులు ఎంతగానో దోహదపడతాయని మంత్రి తెలిపారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే కంచర్ల శ్రీహరి నాయుడు, ఆత్మకూరు ఏఎంసీ చైర్మన్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు, ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు తాళ్లూరి గిరినాయుడు, ఆత్మకూరు ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి, మర్రిపాడు మండల టిడిపి కన్వీనర్ దేవరాల గంగాధర్, భీమవరం సొసైటీ ప్రెసిడెంట్ ఎర్రమల చిన్నారెడ్డి, బోదవాడ సొసైటీ ప్రెసిడెంట్ వనిపెంట వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీపీ కటారి రమణయ్య, చాబోలు సర్పంచ్ పుట్టం శ్రీనివాసులురెడ్డి, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి భూమిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షులు కోనంకి శ్రీనివాసులు నాయుడు, కేతిగుంట మాజీ సర్పంచ్ మందాడి శ్రీనివాసులు నాయుడు, శ్రీరాములు నాయుడు, పొంగూరు గ్రామ టీడీపీ నాయకులు ఏలూరి శివ, ఉరిమిండి పెంచల్ రెడ్డి, ఏలూరి రామచంద్రయ్య, మండల తహసీల్దార్ అనిల్ కుమార్ యాదవ్, ఎంపీడీవో నాగేశ్వర ప్రసాద్, ఆత్మకూరు నియోజకవర్గ బీజేపీ నాయకులు కంది మల్లికార్జున్ రెడ్డి, మండల బిజెపి అధ్యక్షులు మురళిరెడ్డి, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

- కెనరా బ్యాంక్ జనరల్ మేనేజర్ మితుంతయ్య
- కావలి ఎడవల్లిలో కెనరా బ్యాంకు ప్రారంభించిన జిఎం, ఆర్ఎం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** పొదుపు మహిళలు పొదుపు రుణాలతోపాటు స్త్రీ శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కెనరా బ్యాంకు జనరల్ మేనేజర్ పాండురంగ మితుంతయ్య, ఆర్ఎం అడారి నాగరాజులు పేర్కొన్నారు. సోమవారం ఏఎస్ పేట మండలం కావలి ఎడవల్లి గ్రామంలో పునర్నిర్మాణ పనులు చేసిన కెనరా బ్యాంకు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా తిరుపతి సర్కిల్ జనరల్ మేనేజర్ పాండురంగ మితుంతయ్య, నెల్లూరు రీజనల్ మేనేజర్ అడారి నాగరాజు పాల్గొన్నారు. కావలి ఎడవల్లి కెనరా బ్యాంకు మేనేజర్ బి.తిలక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిఎం, ఆర్ఎంలు పాల్గొన్నారు. ఈ మేరకు మేనేజర్ గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పునర్నిర్మాణం చేసిన బ్యాంకును అన్ని కౌంటర్లను జిఎం మితుంతయ్య ఆర్ఎం నాగరాజు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజర్ తిలక్ మాట్లాడుతూ.. బ్యాంకు పరిధిలో 13వేల మంది ఖాతాదారులు ఉన్నారని తెలిపారు. అలాగే 125 కోట్ల టర్నోవర్ జరుగుతుందని పేర్కొన్నారు. అగ్రికల్చర్ రుణాలుగా 53 కోట్లు గోల్డ్ రుణాలు 32 కోట్ల రుణాలు, వివిధ పథకాల ద్వారా ఖాతాదారులకు రుణాలు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే బ్యాంకు పరిధిలో సుమారు 200 పొదుపు సంఘాలు ఉన్నాయని వారికి విరివిగా రుణాలు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే జీఎం మితుంతయ్య, ఆర్ఎం నాగరాజు మాట్లాడుతూ.. ప్రతి కెనరా బ్యాంక్‌ను కార్పొరేట్ స్థాయిలో ఏసి సౌకర్యంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ, ఖాతాదారులకు మెరుగైన సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. తక్కువ వడ్డీతో హౌసింగ్ రుణాలు పర్సనల్ రుణాలు విద్య రుణాలు వెహికల్ రుణాలు వ్యవసాయ రుణాలు గోల్డ్ రుణాలు మార్టేజ్ రుణాలను అందజేస్తున్నట్లు తెలిపారు. రైతుల కోరిక మేరకు బంగారు రుణాలను వడ్డీ కట్టి రెన్యువల్ చేసుకునే విధంగా అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. సంవత్సరం లోపే రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. గోల్డ్ రుణాలు తీసుకున్న ఖాతాదారులు అందుకు సంబంధించి ఇన్సూరెన్స్ కట్టుకోవచ్చని సూచించారు. ఈ మేరకు రైతులు హర్షం వ్యక్తం చేశారు ఎస్ హెచ్‌సి గ్రూపులకు అదనంగా స్త్రీ శక్తి రుణాలు 50వేల నుంచి 5లక్షల రూపాయల వరకు తీసుకోవచ్చని తెలిపారు. అలాగే రైతులకు తాత్కాల్ రుణాలు అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఖాతాలో మినిమం బ్యాలెన్స్ లేకపోయినా చార్జెస్ పడవని పేర్కొన్నారు. ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు తమ బ్యాంకు నుండి తక్కువ రాయితీతో రుణాలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే డిపాజిట్ చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా తెలుగు యువత మాజీ అధ్యక్షులు గ్రామ నాయకులు ఏలూరి మాలాద్రి నాయుడు మాట్లాడుతూ.. కావలి ఎడవల్లి గ్రామంలో 1990 సంవత్సరంలో బ్యాంకు ప్రారంభించడం జరిగిందని అప్పటినుంచి అంచలంచలుగా అభివృద్ధి చెందుతూ ప్రజలకు ఖాతాదారులకు విరివిగా రుణాలు అందజేస్తున్నాడంపై హర్షం వ్యక్తం చేశారు. అలాగే గతంలో పొగాకు బేరన్లకు ఐదు లక్షల రూపాయల వరకే రుణాలు ఇచ్చేవారని ప్రస్తుతం 7లక్షలకు పెంచడంపై రైతులకు ఎంతో ఉపయోగంగా ఉందని అన్నారు బ్యాంకు సిబ్బంది ఖాతాదారులతో ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ వారికి బ్యాంకు నుండి అవసరమైన పనులను ఇబ్బందులకు గురి చేయకుండా వెంటనే పరిష్కరిస్తూ ఉంటారని కొనియాడారు. ఈ సందర్భంగా జిఎం మితుంతయ్య, ఆర్ ఎం నాగరాజులను శాలువాలు కప్పి బొకే అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కావలి ఎడవల్లి బ్యాంక్ మేనేజర్ బి.తిలక్ జిల్లా తెలుగు యువత మాజీ అధ్యక్షులు ఏలూరి మాలాద్రి నాయుడు బ్యాంకు సిబ్బంది బ్యాంకు పరిధిలోని పొదుపు మహిళలు ఖాతాదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పిన కారు.. బీజేపీ నాయకునికి గాయాలు



**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులు ముడమాల రమేష్‌రెడ్డి కారు సోమవారం తెల్లవారుజామున అదుపుతపడంతో ఆయనకు స్వల్ప గాయాలతో బయట పడ్డారు. వివరాల్లోకెళితే ముడమాల రమేష్ రెడ్డి ఆదివారం నాడు మండల పరిధిలోని బెడుసుపల్లి ఆశ్రమంలో జరుగుతున్న శ్రీ శ్రీ జగద్గురు కాశిరెడ్డి నాయన జన్మదిన వేడుకలు కు అన్ని ఏర్పాట్లను పరిశీలించి, పూజా కార్యక్రమాలు ముగిసిన తర్వాత సోమవారం తెల్లవారుజామున ఆయన స్వగ్రామం బసినేనిపల్లికి పోతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఆయనతోపాటు కారులో సంజీవరెడ్డి నగర్ చెందిన నలుగురు భక్తులు సైతం తమను తమ గ్రామం వద్ద దింపమని అడగడంతో వారిని సైతం ఆయన వాహనంలో ఎక్కించుకొని పోయారు. ఈ ఘటనలో అందరికీ స్వల్ప గాయాలు అవడంతో ఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వారికి వైద్యం అందిస్తున్నారు. ఈ సందర్భంగా ముడమాల రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. తాను ఆ భగవంతుడు దయవల్ల క్షేమంగా ఉన్నానని కార్యకర్తలు అభిమానులు ఎవరు విచారించ నవసరం లేదని తెలిపారు. త్వరలోనే తాను మరల అందరిని కలుస్తానని ఎవరు కంగారు పడవద్దని విజ్ఞప్తి చేశారు. కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు ఆయన త్వరగా కోలుకుని ప్రజల ముందుకు రావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## తెలుగుసాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిన కవి వేమన




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుసాహిత్యంలో తనదైన శైలిలో కవిత్వం చేసి సందేశాత్మక పద్యాలను రచించిన యోగి వేమన అందరిలో నిలిచి పోయారని ఆత్మకూరు ఎంపిడివో పి.రఫీఖాన్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిడివో రఫీఖాన్ ఆధ్వర్యంలో యోగివేమన జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వేమన చిత్రపటానికి పూలమాల వేసిన రఫీఖాన్ ఘననివాళులర్పించారు. ఈసందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ.. వేమన ప్రజాకవి, తత్వవేత్త, సమాజ సంస్కర్త అని, ఆయన సరళమైన పద్యాలద్వారా లోతైన జీవనసత్యాలను సామాన్య ప్రజలకు అందించారని పేర్కొన్నారు. సమాజానికిసందేశాత్మక పద్యాలు చరించారని ఆయన పేర్కొన్నారు. కుల, మతాలకతీతంగా సమానత్వం,సత్యం అనే సారంశాన్ని ఆయన ప్రజలకందించారన్నారు. రాయలసీమ ప్రాంతానికి చెందినవారుగా భావిస్తున్న వేమన యవ్వనంలో భౌతికజీవనం అనుభవించారని, అనంతరం జీవితసత్యాలను యోచించి వైరాగ్యమార్గాన్ని అనుసరించారని రఫీఖాన్ పేర్కొన్నారు. తెలుగువారందరికీ అరన్ధమయ్యేరీతిలో సరళమైన, గ్రామీణ భాషతో సమాజదోషాలపై స్పష్టమైన విమర్శలు చేస్తూ వాస్తవాలను వివరిస్తూ ఆయన పద్యాలుంటాయని రఫీఖాన్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డిప్యుటి ఎంపిడివో పి.భువనేశ్వరి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాలలో విలేజ్ క్లినిక్ బిల్డింగ్ పనులకు శంకుస్థాపన

## టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి





**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని పెనుబర్తి, మాదరాజ గూడూరు గ్రామలలో ఒక్కొక్క గ్రామానికి 36లక్షల రూపాయల చొప్పున రెండు గ్రామాలకు 72లక్షల రూపాయల వ్యయంతో ప్రభుత్వ విలేజ్ క్లినిక్ బిల్డింగ్ పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా నెల్లూరు ఏఎంసీ చైర్మన్ మనుబోలు శ్రీధర్‌రెడ్డి పాల్గొనడం జరిగింది. అనంతరం టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, యువనేత, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ ఆశీస్సులతో శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో వందలకోట్ల రూపాయల నిధులతో అభివృద్ధిపనులు జరుగుతున్నాయని తెలియజేశారు. అలాగే కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నెల్లూరు రూరల్ మండలంలో 116 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా మాటకు కట్టుబడివుండే మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. ప్రజలకు ఏ సమస్య ఉన్నా తోడుగా, అండగా ఉంటామని తెలియజేశారు. అలాగే కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అభివృద్ధి, సంక్షేమం రెండూ రెండు కళ్ళలా భావించి పనిచేస్తున్నాము. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహాయ సహకారాలతో ఎన్నడూ లేని విధంగా రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి సారథ్యంలో అభివృద్ధి జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, గుండ్లపాలెం పీఏసీఎస్ సొసైటీ చైర్మన్ వమునుల ప్రదీప్, జెడ్పి కోఆప్షన్ మెంబర్ అల్లాబక్షు, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇంచార్జ్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పల్లంరెడ్డి రవీంద్రారెడ్డి, ఎన్‌టీఎస్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు ఏలూరు శివయ్య నాయుడు, టీడీపీ నాయకులు పల్లంరెడ్డి భాస్కర్‌రెడ్డి, చిరమణ శ్రీనివాసులు రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ సారంగం గున్నయ్య, మాదరాజుగూడూరు గ్రామ సర్పంచ్ సి హెచ్. వెంకటేశ్వర్లు యాదవ్, మాదరాజుగూడూరు పీఏసీఎస్ సొసైటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, వార్డ్ మెంబర్ నవీన్, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు పందిపాటి రాము తదితరులు పాల్గొన్నారు.

# బకాయిలు ఉన్న వారు పన్నులు చెల్లించండి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై. నందన్ స్థానిక 37వ డివిజన్ మాగుంట లేఔట్ సరస్వతి నగర్ ప్రాంతంలో రెవెన్యూ విభాగం అధికారులతో కలిసి సోమవారం పర్యటించారు. 37/1 సచివాలయం పరిధిలోని సీవీ రామన్ పాత హైస్కూల్ ప్రాంగణానికి సంబంధించి ఖాళీ స్థలం పన్నులు బకాయిలు ఉండటంతో సంబంధిత యజమానులతో మాట్లాడి వెంటనే చెల్లించవలసిందిగా ఆదేశించారు. ఖాళీ స్థలం పన్నులు బకాయిలు ఉన్న స్థలాలలో హెచ్చరిక నోటీసులు ఏర్పాటు చేయాలని అధికారులను కమిషనర్ సూచించారు. ప్రతి ఆస్తికి అసెస్మెంట్ ఉండేలా తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని, మొండి బకాయిదారులను తానే స్వయంగా కలిసి పన్నులు వసూలు చేయించడానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. డివిజన్ పరిధిలోని వివిధ భవనాలకు ఆస్తిపన్నుల అసెస్మెంట్ డిమాండ్లను కమిషనర్ తనిఖీ చేశారు. బకాయిలు ఉన్నవారు వెంటనే చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ రెవెన్యూ విభాగం అధికారి సమద్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సీవీఎస్ కిరణ్, రవి, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జాఫర్ అకాల మరణం తీవ్రంగా కలచివేసింది



- కుటుంబ సభ్యుని కోల్పోయినంతలా బాధ పడ్డా
- జాఫర్ మృతి టీడీపీకి, మైనార్టీ సమాజానికి తీరని లోటు
- మంచి నిబద్ధత గల నాయకుడిని కోల్పోవడం చాలా బాధాకరం
- జాఫర్ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం
- మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన తెలుగుదేశం పార్టీ మైనార్టీ యువ నేత మహమ్మద్ జాఫర్ షరీఫ్ (జాకీర్) మృతి తనను తీవ్రంగా కలచివేసిందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. జాఫర్ అకాల మరణం తెలుగుదేశం పార్టీకి మాత్రమే కాదు, మైనార్టీ సమాజానికి కూడా తీరని లోటుగా మిగిలిపోయిందని అన్నారు. నెల్లూరు నగరం ఖుద్దూస్ నగర్‌లోని జాఫర్ నివాసానికి సోమవారం వెళ్లిన మంత్రి ఆనం శోకసంతప్త కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధాతప్త హృదయంతో ఉన్న వారు కుటుంబాన్ని ఓదార్చుతూ.. ఈ కఠిన సమయంలో తెలుగుదేశం పార్టీ సంపూర్ణంగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అంతేకాకుండా జాఫర్ ఒక సాధారణ కార్యకర్తగా ప్రారంభమై, తన నిబద్ధతతో మైనార్టీ సెల్‌లో చురుకైన యువ నాయకుడిగా ఎదిగారని మంత్రి గుర్తు చేశారు. అదేవిధంగా కార్యకర్తలతో కలిసిమెలిసి పనిచేస్తూ, పార్టీ బలోపేతమే లక్ష్యంగా నిరంతరం శ్రమించిన నిజాయితీ గల నాయకుడిగా ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ముస్లిం సమాజంలో తెలుగుదేశం పార్టీకి బలమైన స్వరం జాఫర్‌గా నిలిచారని ప్రశంసించారు. పార్టీ, ప్రజాసేవ పట్ల జాఫర్ చూపిన అంకితభావం రాబోయే తరాల కార్యకర్తలకు మార్గదర్శకంగా నిలుస్తుందని మంత్రి ఆనం తెలిపారు. ఈ విషాదాన్ని భరించే శక్తిని కుటుంబ సభ్యులకు భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థిస్తూ, జాఫర్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మైనార్టీ సెల్ ప్రతినిధులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## లీగల్ కౌన్సిలర్ పోస్ట్‌కి దరఖాస్తులు చేసుకోండి

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ నెల్లూరు జిల్లా నందు నడుపుతున్న గృహ హింస రక్షణ విభాగం నందు ఖాళీగా ఉన్న లీగల్ కౌన్సిలర్ పోస్టుకు కాంట్రాక్టు పద్ధతులో దరఖాస్తు ఆహ్వానించడం జరిగింది. ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు 08-01-2013 ప్రకారం లీగల్ కౌన్సిలర్ పోస్ట్‌కు కావలసిన అర్హత : లీగల్ కౌన్సిలర్ పోస్ట్ కాంట్రాక్టు పద్ధతిన, ఒక సంవత్సరకాలం కాల పరిమితి, దరఖాస్తు దారులు ఎల్ఎల్‌బి లేద బిఎల్ పాస్ అయి ఉండి, న్యాయవాదిగా కనీసం ఐదు సంవత్సరాలు అనుభవం కలిగి ఉండాలి. 12-01-2026 నాటికి గరిష్ట వయసు 42 సంవత్సరాలు దాటకూడదు, గౌరవ వేతనం 35వేలు, లీగల్ కౌన్సిలర్ నియమింపబడిన అభ్యర్థి న్యాయవాదిగా సొంత ప్రాక్టీసు చేయరాదు, లీగల్ కౌన్సిలర్‌గా నియమింపబడిన అభ్యర్థి గృహ హింస చట్టం, రక్షణ అధికారి అప్పగించిన విధులు బాధ్యతగా నిర్వహించాలి, దరఖాస్తుదారుడు ధ్రువపత్రాలతో 20-01-2026 తేది నుండి 27-01-2026 తేది సాయంత్రం 5 లోగా (కార్యాలయం పని దినాల్లో) జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికారిణి కార్యాలయం రాజరాజేశ్వరి గుడి ఎదురుగా, రెవెన్యూ కాలనీ, శిల్ప స్కూల్ దగ్గర నెల్లూరు జిల్లా కార్యాలయం నందు సంప్రదించవలసినదిగా తెలియజేశారు.

## ఇసుక రీచ్‌లను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, ఆర్‌డీఓ అనూషలతో కలిసి నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై. నందన్ స్థానిక పొర్లు కట్ట, బోడిగాడి తోట, దీన్ దయాల్ నగర్, భగత్ సింగ్ కాలనీ ప్రాంతాలలోని పెన్నానది ఇసుక రీచ్‌లను సోమవారం తనిఖీ చేశారు. ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న ఇసుక రీచ్ల నిర్వహణ, తవ్వకాలు, రవాణా, డంపింగ్ తదితర అంశాలను అధికారుల బృందం తనిఖీ చేసింది. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఎస్ఈ దేశ్ నాయక్, అర్బన్ తహసీల్దార్ షఫీ మాలిక్, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ బుగ్గేశ్వరస్వామికి అభిషేకం



**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాపూరు మండలంలోని అకిల వలస గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామి అభయారణ్యం లో స్వయంభుగా వెలసియున్న శ్రీశ్రీబుగ్గేశ్వర స్వామివారి దేవాలయం లో సోమవారం భక్తులు అభిషేకాలతో శ్రీస్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం కావడంతో శ్రీ స్వామివారికి అభిషేకాలతో పూజలు నిర్వహించేందుకు భక్తులు శ్రీబుగ్గేశ్వరస్వామి దేవాలయానికి అధిక సంఖ్యలో తరలివచ్చారు.

## జమ్ము కాశ్మీర్ లడక్‌లో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి





**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :** వైఎస్సార్‌సీపీ నాయకులు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్ర శేఖర్‌రెడ్డి జమ్ము కాశ్మీర్ సరిహద్దు ప్రాంతాలను సందర్శించారు. 16703 అడుగుల ఎత్తులో, మైనస్ 15డిగ్రీల శీతల ఉష్ణోగ్రత కలిగిన షింకుల ప్రాంతం భారతదేశంలో ఉన్న అద్భుతమైన ప్రాంతాలలో ఇది ఒకటని చంద్ర శేఖర్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ ప్రాంతాన్ని సందర్శించడం ద్వారా ప్రతి ఒక్కరు భారత దేశం యొక్క అద్భుతాలను చూసిన తృప్తి, ఒక చక్కని అనుభూతి కలుగుతుందని తెలిపారు.

# వినూత్నంగా వన్ విలేజ్.. ఫోర్ విజిట్స్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** వన్ విలేజ్.. 4 విజిట్స్ కార్యక్రమంలో ప్రజలు తెలిపిన సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్. శంకరన్ హాలులో వన్ విలేజ్.. 4 విజిట్స్, రెవెన్యూ పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ, పిజిఆర్ఎస్ అర్జీలు, యూరియా నిల్వలు, చాంపియన్ ఫార్మర్ కార్యక్రమం, గృహ నిర్మాణాల ప్రగతి తదితర అంశాలపై ఆర్డీవోలు, కమిషనర్లు, ఎంపిడివోలు, తహశీల్దార్లు, వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వన్ విలేజ్.. 4 విజిట్స్ కార్యక్రమంలో ప్రజలు, రైతులు తెలియజేసిన రెవెన్యూ సంబంధిత సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే పరిష్కరించాలన్నారు. జిల్లావ్యాప్తంగా డిసెంబర్ నెలలో ఈ కార్యక్రమం నిర్వహించిన గ్రామాల్లో ఎలాంటి పెండింగ్ లేకుండా సమస్యల పరిష్కారం జరగాలని స్పష్టం చేశారు. జిల్లాలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, రైతుల అవసరాలకు అనుగుణంగా సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. చాంపియన్ ఫార్మర్లను ప్రోత్సహిస్తూ, వారి ద్వారా మిగిలిన రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించాలని సూచించారు. పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యంగా, బాధ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీదారులతో నేరుగా మాట్లాడి ఎండార్సుమెంట్లు ఇవ్వాలని, క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రతి సమస్య మళ్లీ పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని తెలిపారు. పరిష్కారం సాధ్యం కాకపోతే స్పష్టమైన కారణాలతో కూడిన ఎండార్సుమెంట్‌ను అర్జీదారునికి అందజేయాలని ఆదేశించారు. జిల్లాలో గుర్తించిన నాణ్యతలోపం ఉన్న గృహ నిర్మాణాలను సంబంధిత కాంట్రాక్ట్ ఏజెన్సీలతో సమన్వయం చేసుకుని మరమ్మతులు పూర్తి చేయించాలని హౌసింగ్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్సులో జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్ఓ విజయ్‌కుమార్, జడ్పీ సీఈఓ శ్రీధర్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, పశుసంవర్ధక జెడి రమేష్ నాయక్, ఉద్యానవన అధికారి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమానికి పేటెంట్ జగన్మోహన్ రెడ్డి

**టీడీపీ పాలనలో అభివృద్ధి జాడే లేదు - వైసీపీ నాయకులను పరామర్శించిన కాకాణి**



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమానికి పేటెంట్ లాంటివారాని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం పొదలకూరులో ఆయన పర్యటించారు. పలువురు వైసీపీ నాయకులను ఆయన పరామర్శించారు. శస్త్రచికిత్స చేయించుకున్న ఊకోటి లక్ష్మీనారాయణను, తండ్రిని కోల్పోయిన వార్డ్ మెంబెర్ భాస్కర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు.. సర్వేపల్లి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి అంతా వైసీపీ ప్రభుత్వంలో జరిగినదేనని.. టీడీపీ ప్రభుత్వంలో అభివృద్ధి జాడే లేదన్నారు. ప్రధాన రహదారులు, గ్రామాల్లో సీసీ రోడ్లు, సైడు కాలువలు, విద్యుత్ స్థంబాలు, ప్రతిరోజు తాగునీరు సరఫరా, ఇళ్ల పట్టాల పంపిణీ, పింఛన్లు పెంపు ఇలా అభివృద్ధి అంతా మా ప్రభుత్వంలో మాత్రమే జరిగిందన్నారు. మీరు ఎంతసేపటికి లే-అవుట్ల దగ్గర డబ్బులు దండుకోవడం, వైసీపీ నాయకులపై దొంగ కేసులు పెట్టడం ఇదే పనిగా మీ పాలన సాగుతుందన్నారు. ఇరిగేషన్‌పై చర్చకు సిద్ధమా.. అంటే దానికి బదులు చెప్పరు.. రెండోసారి కూడా ఛాలెంజ్ విసురుతున్నాను.. ఇప్పటికైనా ఇరిగేషన్‌పై చర్చకు సిద్దమా ? అని ప్రశ్నించారు. మేము ఎప్పటికి ప్రజల పక్షమే అన్నారు. కాబట్టే మొన్న మెడికల్ కాలేజీల ప్రవేటికరణపై తిరుగుబాటు చేశాం.. నేడు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌పై తిరుగుబాటుకు సిధమవుతున్నామన్నారు. కచ్చితంగా మళ్ళీ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బచ్చల సురేష్‌కుమార్‌రెడ్డి, అంజాద్, ఇంద్రసేనా గౌడ్, భాస్కర్ రెడ్డి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# క్రీడాపోటీల నిర్వహణ అభినందనీయం : డాక్టర్ షకీలా




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆటలు, క్రీడల పోటీలను నిర్వహించి యువతను ప్రోత్సహించడం అభినందనీయంకాగా పండుగ రోజుల్లో నిర్వహించడం అత్యంత ఆనందదాయకమని ఆత్మకూరు బిఎస్ఆర్ హాస్పిటల్ ఎం.డి డాక్టర్ ఏ.షకీలా పేర్కొన్నారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగల సందర్భంగా పెద్దఎత్తున ఆటలు, క్రీడాపోటీలను నిర్వహించిన విషయం విధితమే. కాగా ఈపోటీల్లో విజేతలకు డాక్టర్ షకీలా ఆదివారం రాత్రి బహుమతి ప్రదానం చేశారు. ఆత్మకూరులో 41 ఏళ్లుగా క్రమం తప్పకుండా సంక్రాంతి ఆటల పోటీలను నిర్వహిస్తున్నారు. 4 దశాబ్దాలుకుపైగా సంక్రాంతి పండుగల సందర్భంగా యువత చెడుతోవకు వెళ్ళకుండేలా ఈపోటీలను నిర్వహిస్తున్న డివైఎఫ్ఐ ప్రతినిధులను డాక్టర్ షకీలా అబినందించారు. ఆటలు, క్రీడలు యువతకు అత్యంత ప్రయోజనకరమని, దేహదారుఢ్యాన్ని, ఆరోగ్యాన్ని, క్రమశిక్షణను తదితరాలను పెంపొందిస్తాయని ఆమె పేర్కొంటూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆత్మకూరులో క్రమం తప్పకుండేలా ఈపోటీలను నిర్వహించడం హర్షదాయకమన్నారు. పండుగల సందర్భంగా యువత జూదం జోలికెళ్ళకుండా వారందరినీ ఆటలు, క్రీడలవైపు మళ్ళించే ప్రయత్నం అభినందనీయం, అత్యంతావశ్యకమని ఆమె పేర్కొన్నారు. ఎంతో వ్యయప్రయాసలతో వారు నిర్వహించే ఈ పోటీలకు అందరూ తమవంతుగా సహకారమందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ షకీలా పేర్కొన్నారు. సిపిఎం పట్టణ కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, సిఐటియు జిల్లా నాయకుడు జివి శివప్రసాద్‌లు మాట్లాడుతూ.. సిపిఎం,అనుబంధ సిఐటియు, డివైఎఫ్ఐ సంఘాలు ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజాసమస్యలపై పోరాటాలు సాగిస్తూ క్రమం తప్పకుండా యువతను సన్మార్గంలో ఉంచేలా, వారికి ఆటలు, క్రీడలపట్ల ఆసక్తిపెంపొందించేలా, ప్రోత్సహించేలా సంక్రాంతి సందర్భంగా ఆటల పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. క్రికెట్ పోటీల్లో ప్రణయ్‌వారియర్స్ జట్టు విజేతగా నిలిచిందన్నారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డి, బాల్‌బ్యాడ్మింటన్, షటిల్ పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన వివిద పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి డాక్టర్ షకీలా చేతులమీదుగా బహుమతాప్రధానం గావించారు. ఈకార్యక్రమంలో జిల్లా కౌలురైతుసంఘం నాయకుడు గంటా లక్ష్మీపతి, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సంధాని, విశ్రాంత ఉపాధ్యాయుడు మొహ్మద్ సాధిక్‌హుస్సేన్, జెవివి నాయకుడు మురళీకృష్ణ, డివైఎఫ్ఐ నాయకులు వాగాల శ్రీహరి, నందా శ్రీనివాసులు, రిచర్డ్, ఐద్వా నాయకురాలు గుల్జార్‌బేగమ్,పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గర్భకోశ నట్టల నివారణకు మందులు పంపిణీ



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని తోటల చెరువుపల్లి గ్రామం రైతు సేవా కేంద్రంలో ఆరోగ్య శిబిరం సోమవారం నిర్వహించారు. మేకలు, గొర్రెలకు గర్భకోశ వ్యాధులు, నట్టల నివారణ సంబంధించి పెంపకందారులకు మందులను అందజేశారు. అనంతరం పియదూడల ఇంజక్షన్ గురించి రైతులకు క్షుణ్ణంగా వైద్యశాల సిబ్బంది వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డిపల్లి వెటర్నరీ డిస్పెన్సరీ నాగరాజు, వెటర్నరీ అసిస్టెంట్ మిట్ట లతన్యకుమార్, మోహన్, నాగేంద్ర పశు పెంపకం దారులు పాల్గొన్నారు.

## కేసు రుజువుతో.. జైలు శిక్ష, జరిమానా

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలం కొత్తకట్టకిందపాలెం గ్రామంలో 2020వ సంవత్సరం జనవరి మాసంలో గుడిపల్లి తిరుపతికి చెందిన ఇట్లు దొంగతనం జరిగింది. ఈ దొంగతనంపై ఫిర్యాదు దారులు కావలి రూరల్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా క్రైమ్ నెంబర్ 26/20 యూ/డీ, 454,380 ఓఆర్ 411 ఐపీసీ కింద నమోదైంది. కేసుల ముద్దాయి నెల్లూరు షఫీ అలియాస్ అశోక్, నార్త్ మోపూరు గ్రామం, అల్లూరు మండలాన్ని చెందిన వ్యక్తి కావలి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కోర్టులో విచారణ జరగగా ముద్దాయిపై నేరం రుజువైనందున అతనికి ఒక సంవత్సరం జైలు శిక్ష, ఐదువేల రూపాయలు జరిమానా విధించారు. సదరు కేసులో ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ మృదుల వాదనలు వినిపించారు.


## వెంకటరమణారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ప్రముఖులు



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని కొత్త కోడూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, రైతు నేత కావల్ రెడ్డి వెంకటరమణా రెడ్డి ఇటీవల మృతి చెందడం గ్రామాన్ని తీవ్రంగా కలిచివేసింది. ఆయన మృతి పట్ల గ్రామ ప్రజలు, రైతాంగం తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నారు. దివంగత వెంకటరమణారెడ్డి కుమారులు నరేంద్ర రెడ్డి, సురేంద్ర రెడ్డిలను పరామర్శించేందుకు బంధుమిత్రులతో పాటు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సోమవారం ఏపీ మాజీ అదనపు అడ్వకేట్ జనరల్, వైయస్సార్సీపీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి పొన్నవోలు సుధాకర్ రెడ్డి స్థానికులతో కలిసి దివంగత వెంకటరమణారెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. నెల్లూరు క్లబ్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి కూడా పరామర్శించిన వారిలో ఉన్నారు.

## పుట్టపై నాగుపాము ప్రత్యక్షం

**సెల్ ఫోన్‌లో వీడియోలు తీసిన భక్తులు**



**మనుబోలు, మేజర్‌న్యూస్ :** చెర్లోపల్లి రైలు గేటు వద్ద కాశీ విశ్వనాథ స్వామి పుట్ట వద్ద నాగుపాము సోమవారం పుట్టపై పడగ విప్పి నిలబడి దర్శనమిచ్చింది. శివలింగంపై పడగ విప్పి నిలబడ్డ పామును అక్కడకు వచ్చిన భక్తులు వీడియోలు ఫోటోలు తీశారు. ఇక్కడ కనిపిస్తున్న పాములు భక్తులకు ఎలాంటి హాని కలిగించకపోవడం గమనార్హం. ఇవి దేవుడు పాములని భక్తులు విశ్వసిస్తున్నారు. తరచూ పుట్టపైన దర్శనమిస్తూ ప్రత్యక్షమవడంతో కాశీ విశ్వనాథ దేవాలయానికి చుట్టుపక్కల ప్రాంతాల్లో మంచి గుర్తింపు వచ్చింది.